ద్రావిడ భాషా సంస్కృతుల పరిశోధన, పరిరక్షణలే లక్ష్యంగా ద్రావిడ విశ్వవిద్యాలయం అవతరించింది. మూడు రాష్ట్రాల కూడలియైన కుప్పం, శ్రీనివాసవనంలో 1091 ఎకరాల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, 1997 చట్టం ప్రకారం స్థాపితమైంది. కుప్పం త్రిభాష సంగమస్థలి కావడం వలన బోధనకు, పరిశోధనకు మిక్కిలి అనువైన ప్రదేశంగా అలరారుతున్నది. ద్రావిడ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, ప్రచురణలతో ద్రావిడ సంస్కృతీ పరిరక్షణ పథంలో నడుస్తున్నది. సముద్రమట్టానికి కొన్ని వందల అడుగుల ఎత్తులో ఉన్నందువల్ల ఇక్కడి వాతావరణం చల్లగాను, ఆహ్లాదకరంగాను, ప్రశాంతం గాను ఉంటుంది. అతి ప్రాచీనమైన, సుసంపన్నమైన ద్రావిడ భాషా సంస్కృతుల అభివృద్ధికి ప్రత్యేకంగా నెలకొల్పినదే ద్రావిడ విశ్వవిద్యాలయం. కుప్పం, చెన్నై-బెంగళూరు రైలు మార్గంలో ఉన్నందున కుప్పంకు బెంగళూరు నుండి, చెన్నై నుండి విరివిగా రైలు సౌకర్యం ఉంది. అంతేకాక కుప్పంకు తిరుపతి నుండి రైలు, బస్సు సౌకర్యం కూడా ఉంది.

### ప్రచురణలు & విస్తరణ సేవల కేంద్రం:

భాషా సమైక్యతా వికాసానికి విశ్వవిద్యాలయం చేపట్టిన కార్యక్రమాలలో ప్రధానమైనది ప్రచురణ, అనువాద కార్యక్రమాలు. ప్రతిభాషలోని ప్రముఖమైన రచనలన్నిటిని ప్రత్యేకంగా వెలువరించడంతో పాటు వాటిని ఇతర భాషీయులకు అనువాద రూపేణ పరిచయం చెయ్యటానికి ఈ విశ్వవిద్యాలయం ఒక బృహత్ప్రణాళికను ప్రారంభించింది. అందులో భాగంగా ప్రచురణలు & విస్తరణ సేవల కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా ప్రచురణలు, అనువాద కార్యక్రమాలను మొదలు పెట్టింది. ఈ ప్రచురణల కేంద్రం ద్వారా ఐదు ద్రావిడ భాషలతో పాటు ఆంగ్లంలో ఉత్తమ గ్రంథాలను వెలువరించిన ఘనత ఈ విశ్వవిద్యాలయానిదే.

### సదస్సు ఆవశ్యకత:

తెలుగు సాహిత్యం వెయ్యేళ్ళ నుండీ వేళ్ళూనుకొని ప్రతి ఒక్క పాఠకుణ్ణి ఉర్రూతలూగిస్తుంది. తెలుగు సాహిత్యం ఒక వటవృక్షం. ఈ వృక్షం దట్టంగా ఉండి తెలుగు పాఠకున్ని అలరిస్తున్నది. తెలుగు సాహిత్యం నన్నయ్య మొదలుకొని అంటే ఆదికవిగా నన్నయ్యను స్వీకరించిన కాలం నుండీ మనకు సుపరిచితమే.

నన్నయ్య నుండీ నేటి వరకూ ఎంతో కవిత్వాన్ని మనం చదివాం. స్వీకరించాం. తెలుగు సాహిత్యం ప్రాచీన, ఆధునిక సాహిత్యాలుగా విభాగాలుగా ఉంది. ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం రెండూ వివిధ ప్రక్రియలను కలిగి ఉన్నాయి. ప్రాచీన సాహిత్యం నన్నయ్య కాలం నుండీ పరిగణనలోకి తీసుకొని, ఆధునిక సాహిత్యాన్ని గురజాడ మొదలుకొని చర్చించుకొనే అవకాశం ఉంది.

ఒక్కొక్కరి కవిత్వ దృక్పథాలు వస్తువుకి సంబంధించినవి, భాషకు సంబంధించినవి, శైలికి సంబంధించినవిగా మనం దర్శించవచ్చు. ఒక్కొక్క కవికీ ఒక్కొక్క కవితా దృక్పథం ఉంటుంది. తెలుగు భారత కర్తలు వ్యక్తం చేసిన కవిత్వ దృక్పథాన్ని పరామర్శిస్తే వారి వారి కవితాదృక్పథం అవగతమౌతుంది. ఇక్కడ నన్నయ్యది పూర్తిగా పౌరాణిక దృష్టి. నన్నయ్య దృష్టిలో భారత రచనా లక్ష్యం జగత్ హితం పాపనివారణమేగాని మరొకటి కాదు. తిక్కన సోమయాజిది రసదృష్టి, తిక్కన వంటి క్రాంతదర్శి మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. వీరి కవితా దృక్పథాన్ని పరామర్శిస్తే నన్నయ్యభట్టు తనే తన కవితా లక్షణాల్ని ప్రసన్న కథా కలితార్థ యుక్తితో కథనం చేయడం కన్పిస్తుంది. ప్రసన్న కథ, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం, అక్షర రమ్యతలు నన్నయ్య కవితా దృక్పథంగా చెప్పుకోవచ్చు. రసాభ్యుచితబంధం రసదృష్టి. నాటకీయత మొదలైన వాటితో పాటు రసానందమే తిక్కన కవితా దృక్పథంగా మనం చెప్పుకోవచ్చు. ఎర్రన శైలిని తీసుకొంటే వర్ణనాత్మకమని చెప్పవచ్చు.

తరువాత ఆధునిక కవుల విషయానికొస్తే శ్రీశ్రీ గురించి మాట్లాడితే మార్క్సిస్ట్ దృక్పథమే కనపడుతుంది. సైద్ధాంతిక నేపథ్యం పునాదిగా వీరి కవితా దృక్పథం పురుడు పోసుకున్నదని చెప్పక తప్పదు. ఆధునిక కవిత్వంలో భావ, అభ్యుదయ, విప్లవ, దిగంబర కవిత్వాలలో వైవిధ్యం కన్పిసుంది. ఈ వైవిధ్య పునాదితో చర్చ జరగవలసిన అవసరం ఉంది. వేల యేళ్ళ నాటి వేదాల్లోనే మనకు కవితాచ్ఛాయలు కన్పిస్తాయి. అలాగే ఉపనిషత్తుల్లో కూడా కొన్ని సందర్భాల్లో కవిత్వ ఛాయల్ని మనం చూడవచ్చు.

నాటి, నేటి కవుల కవిత్వ దృక్పథాల్లో ఎవరికి వారు తమదైన ప్రత్యేకతలను నిల్పుకొన్న వారేనని చెప్పకతప్పదు.

### సదస్సు లక్ష్యాలు:

1). ప్రాచీన కవుల దృక్పథాలకు ఆధునిక కవుల దృక్పథాలకు ఉన్న భేదాన్ని, వాళ్ళ దృక్పథాల్లో వచ్చిన మార్పుల్ని గుర్తించడం.

2). ప్రాచీన, ఆధునిక కవుల దృక్పథాల్ని చర్చించడం వలన విద్యార్థులకు ప్రయోజనాన్ని కల్గించడం.

3). ఒకే వేదికకు అవకాశం కల్పించి తద్వారా భావి పరిశోధకులకు, పరిశోధనకు మంచి మార్గాన్ని చూపడం.

### పత్ర సమర్పణ అంశాలు:

ప్రాచీన – ఆధునిక కవులు, కవితాదృక్పథాలు

1. నన్నయ్య యుగం.
2. శివకవి యుగం.
3. ప్రబంధ యుగం.
4. క్షీణయుగం.
5. ఆధునిక యుగం.
6. నేటి సాహిత్యం.

## ద్రావిడ విశ్వవిద్యాలయం

శ్రీనివాసవనం, కుప్పం – 517 426

### నమోదు దరఖాస్తు

పేరు :

చిరునామా :

హోదా :

చరవాణి :

మెయిల్ ఐడి :

పత్ర సమర్పణ అంశం :

వసతి : అవసరం ఉంది / లేదు

సంతకం

సూచన: పత్రసమర్పకులు తమ పత్రాన్ని పేజ్‌మేకర్ ఎ4 సైజులో అను-ప్రియాంక ఫాంట్‌లో టైప్ చేసి తేది: 05.02.17 లోపు పత్ర సారాంశాన్ని, తేది: 12.02.17 లోపు పూర్తి పత్రాన్ని ఈ-మెయిల్:kavithadrukpadham@gmail.com చేయగలరు

గమనిక: ప్రతి ఒక్కరి పత్రాల్లో ఈ-మెయిల్ ఐడి పేర్కొనాలి. హార్డ్ & సాఫ్ట్ కాపీని పంపవలసిన చిరునామా

ఆచార్య డి.వి.శ్రవణ్‌కుమార్
సంచాలకులు
ప్రచురణల కేంద్రం
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం – 517 426
చరవాణి: 9492634686

## సదస్సు నిర్వహణ కమిటీ:

ప్రధాన పోషకులు
**ఆచార్య ఇ.సత్యనారాయణ,** ఉపాధ్యక్షులు

పోషకులు
**ఆచార్య బి.తిరుపతిరావు,** కులసచివులు

సదస్సు సంచాలకులు
**ఆచార్య డి.వి. శ్రవణ్ కుమార్**

కో-కన్వీనర్లు:
డా.యం.హరికృష్ణ
డా.జి.శైలమ్మ

సభ్యులు:
డా.డి.ఉదయకుమారి, ఉప సంచాలకులు
డా.వి.గోపాల్, సహాయ సంచాలకులు
డా.పి.మురళీకృష్ణారెడ్డి, సహాయ సంచాలకులు
శ్రీమతి వి.కలైయరసి, సహాయ సంచాలకులు
శ్రీమతి ఎస్.హేమలత, సహాయ సంచాలకులు
డా.డి.జ్యోతమ్మ, ఎడిటోరియల్ అసిస్టెంట్
శ్రీ టి.వెంకటస్వామి, అసిస్టెంట్ ఎడిటర్
డా.మల్లేశప్ప, అసిస్టెంట్ ఎడిటర్

వేదిక: ఎమెనో హౌస్, ద్రావిడ విశ్వవిద్యాలయం
18–19, ఫిబ్రవరి, 2017

# ద్రావిడ విశ్వవిద్యాలయం

శ్రీనివాసవనం, కుప్పం – 517 426

## యు.జి.సి. జాతీయ సదస్సు

అంశం :

# తెలుగు కవుల కవితా దృక్పథాలు

(నన్నయ్య నుండి నేటి వరకు)

వేదిక: ఎమెనో హౌస్
18–19, ఫిబ్రవరి, 2017

ప్రచురణలు & విస్తరణ సేవల కేంద్రం
ద్రావిడ విశ్వవిద్యాలయం
శ్రీనివాసవనం, కుప్పం – 517 426